ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
గురువారం 4 జూన్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# పిల్లలచేత అక్షరాలు దిద్దించినా ఎమ్మెల్యే కవ్వంపల్లి



తిమ్మాపూర్ జూన్ 3 ( ప్రజాజ్యోతి ) :- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామం లో బుధవారం నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ శాసన స భ్యులు సత్యనారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల విద్యారంభానిక



# దుర్షేడ్‌లో కలుషిత నీటి కలకలం

**-కలుషిత నీటితో వ్యాధుల భయం**

**- అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల ఇబ్బందులు**

**- బోర్లు బంద్.. నీటి కోసం ప్రజల నిరీక్షణ**

కరీంనగర్ రూరల్,జూన్ 03,ప్రజాజ్యోతి:కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని 4వ డివిజన్ దుర్షేడ్ ప్రాంత ప్రజలు తీవ్ర త్రాగునీటి సమస్యలను ఎదుర్కొంటున్నారు.డివిజన్‌లోని మూడు వాటర్ ట్యాంకులకు నీటిని సరఫరా చేసే ప్రధాన బావి నిర్వహణ లేక అపరిశుభ్రంగా మారడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**చెత్తతో నిండిన బావి.. కలుషితానికి కేంద్రం...**

ప్రజలకు త్రాగునీరు అందించే బావికి రక్షణ కప్పు లేకపోవడంతో చెత్తాచెదారం నేరుగా బావిలో పడుతోంది. బావి చుట్టూ పరిశుభ్రత లేకపోవడం వల్ల అది మురికికూపంలా మారిందని స్థానికులు చెబుతున్నారు. కనీసం బ్లీచింగ్ పొడి కూడా చల్లడం లేదని వారు ఆరోపిస్తున్నారు.

**స్మశానం, వాగు సమీపంలో ఉండటంతో మరింత ప్రమాదం...**

బావికి ఎగువ భాగంలో స్మశానం ఉండటంతో పాటు పక్కనే వాగు ప్రవహిస్తోంది. స్మశానంలో వదిలివేసిన చెత్త గాలికి బావిలో పడిపోతుండగా, మూగజీవాల కళేబరాలను వాగులో వేయడం వల్ల నీరు మరింత కలుషితం అయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**బోర్లు పనిచేయక నీటి కష్టాలు...**

డివిజన్‌లో కొన్ని బోర్లు పనిచేయకపోవడంతో ప్రజలకు త్రాగునీటి సమస్యలు మరింత తీవ్రమయ్యాయి.కొత్త బోరు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన నీటిని అందించాలని,అలాగే ప్రస్తుతం ఉన్న బావికి పైకప్పు ఏర్పాటు చేసి సరైన నిర్వహణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. గేట్‌వాల్ లీకేజీల కారణంగా కూడా నీరు కలుషితమవుతోందని వారు చెబుతున్నారు.

**సమస్యలు చెప్పుకునే అధికారే లేరని వేదన...**

దుర్షేడ్ ప్రాంతం గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు సమస్యలను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తే వెంటనే పరిష్కారం లభించేదని స్థానికులు గుర్తు చేస్తున్నారు.నగరపాలక **ఒక హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు చేయాలి..**సానిటేషన్, విద్యుత్, మంచినీటి వంటి విభాగాలకు వేర్వేరు అధికారులు ఉండటంతో ప్రజలకు ఎవరిని సంప్రదించాలో అర్థం కావడం లేదని వాపోతున్నారు.డివిజన్ కార్యాలయంలో సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లు ప్రదర్శించడంతో పాటు, ప్రజల సమస్యలను స్వీకరించే ఒకే హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

**అధికారులు స్పందించకపోతే ఆరోగ్య సమస్యల ముప్పు...**

కలుషిత నీటిని తాగడం వల్ల ప్రజలు అంటువ్యాధులు,ఇతర ఆరోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బావి శుద్ధి,బోర్ల మరమ్మతులు, త్రాగునీటి సరఫరా మెరుగుదలపై తక్షణ చర్యలు చేపట్టాలని డివిజన్ ప్రజలు కోరుతున్నారు.

# రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

-జిల్లాలో తుది దశకు వడ్ల కొనుగోళ్లు

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- కాంగ్రెస్ పార్టీలో చేరిన హన్మాజీపేట ఉపసర్పంచ్ ఆవునూరి శంకరవ్వ పలువురు వార్డు సభ్యులు

- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



# గ్రామసభలు, వార్డు సభల ద్వారా ప్రభుత్వ సందేశం ప్రతి ఇంటికి చేరాలి



## కోనేరుపల్లి- కొక్కెరకుంట రోడ్డు పనులకు శంకుస్థాపన



చొప్పదండి, జూన్ 3 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం కోనేరు పల్లె గ్రామం నుండి రామడుగు మండలం కొక్కెరకుంట వరకు రు .50 లక్షల సుడా నిధులతో నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు సూడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తో కలిసి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం పలు గ్రామాలకు సంబంధించిన కుల సంఘ భవనా లకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. కోనేరుపల్లె, కాట్నపెల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలకు హాజరు అయ్యి లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన రుక్మపూర్ నివాసి మ్యాకల కొమురయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి రు.10,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాట్నపల్లి సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి ,మండల నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మున్సిపల్ పాలక వర్గం, మార్కెట్ కమిటీ పాలకవర్గం, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



కొనరావుపేట, జూన్.3(ప్రజాజ్యోతి)పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అన్నారు..కొనరావుపేట మండలం మర్తన్నపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివా స్, ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం,జిల్లా నాయకులు ఫిరోజ్ పాషా,ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రభాకర్,సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య సర్పంచులు బోయిని దేవరాజు ,డైరెక్టర్ లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌కు స్వాగతం

**- నంది మేడారం అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వీట్ల పంపిణీ**



ధర్మారం,జూన్3(ప్రజాజ్యోతి న్యూస్):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నంది మేడారం అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, న్యాయవాదుల వృత్తి గౌరవాన్ని పరిరక్షించడంతో పాటు వారి భద్రతకు చట్టబద్ధమైన రక్షణ కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకొచ్చిన అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు.న్యాయవాదుల సమస్యలను గుర్తించి వారి సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య న్యాయవాదుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని పేర్కొన్నారు.న్యాయ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న న్యాయవాదులకు భద్రత కల్పించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన న్యాయ సేవలు అందించే అవకాశం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నంది మేడారం అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు గడ్డం లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొట్ల. లక్ష్మీ నర్సయ్య, జాయింట్ సెక్రటరీ ఆకారి రాజేశం, ట్రెజరర్ నూనె సత్యనారాయణ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ భీమారపు సంపత్, సీనియర్ ఈసీ సభ్యుడు పురాణం సందీప్ కుమార్, న్యాయవాదులు ఎంపల్లి ప్రకాష్, బండి సురేష్ తదితరులు పాల్గొని స్వీట్లు పంపిణీ చేశారు.

## పిల్లలచేత అక్షరాలు దిద్దించినా ఎమ్మెల్యే కవ్వంపల్లి



తిమ్మాపూర్ జూన్ 3 ( ప్రజాజ్యోతి ) :- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామం లో బుధవారం నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ శాసనసభ్యులు సత్యనారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల విద్యారంభానికి అక్షరాభ్యాసమే తొలి మెట్టు అని అన్నారు.అనంతరం నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలచేత అక్షరాలు దిద్దించి వారిని ఆశీర్వదించారు. అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లల జీవితంలో అక్షరాభ్యసమే కీలకమన్నారు.ప్రతి చిన్నారి భవిష్యత్తుకు అక్షరాభ్యసమే బలమైన పునాది అని అన్నారు. చిన్నారు లు చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకోవాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. అందులో భాగంగానే నూతన భవనాల నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. పిల్లలకు మెరుగైన వసతులు, సురక్షితమైన వాతావరణంలో విద్యా, పోషకాహార సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమాధికారి ఎం.సరస్వతి, ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



తిమ్మాపూర్.జూన్ 3 ( ప్రజాజ్యోతి ) :- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తిమ్మాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 78మందికి సీఎంఆర్ఎఫ్ కింద మొత్తం 26.23 లక్షలు మంజూరు కాగా, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సాయం అందిస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందన్నారు. లబ్ధిదారులు అందుకున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దావు సంపత్ రెడ్డి,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, బుధారపు శ్రీనివాస్, ఎస్.కొండల్ రావు,అసోద శ్రీనివాస్,పెరుక శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి,తిరుపతిరెడ్డి, తమ్మనవేణి రాములు యాదవ్,ఎలుక రాజు, నోముల అనిల్,గుంటి మల్లేశం,సుంకె నరేందర్, మాచర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభలు, వార్డు సభల ద్వారా ప్రభుత్వ సందేశం ప్రతి ఇంటికి చేరాలి

: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

..జూన్ 4, 6, 8, 10 తేదీల్లో నిర్వహించే గ్రామసభలు, వార్డు సభల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలి

..ఎస్ఐఆర్ కార్యక్రమం, సూపర్ ఎల్‌నినో పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలపై సమగ్ర అవగాహన కల్పించాలి

...వడదెబ్బ మరణాల ఎక్స్‌గ్రేషియా, ఎన్ఎఫ్‌బిఎస్ పథకాలపై ప్రజలకు విస్తృత ప్రచారం నిర్వహించాలి

..ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, జూన్-03 ప్రజా జ్యోతి;**
జిల్లాలో నిర్వహించనున్న గ్రామసభలు, వార్డు సభల ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై సందేశం ప్రతి ఇంటికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.బుధవారం ఎన్‌టీపీసీ కాకతీయ ఫంక్షన్ హాల్‌లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్ )అరుణశ్రీ తో కలిసి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, వ్యవసాయ, పోలీసు, వైద్య, విద్యుత్, నీటిపారుదల తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గ్రామపంచాయతీలు, మున్సిపల్, పట్టణ ప్రాంతాల్లో వడదెబ్బ కారణంగా ఎవరైనా మరణిస్తే రాష్ట్ర ప్రభుత్వం రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తుందని తెలిపారు. అయితే ఎక్స్‌గ్రేషియా మంజూరుకు ఎఫ్ఐఆర్, పోస్టుమార్టం నివేదిక, మరణ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్‌బీఎస్)ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. కుటుంబంలో మరణం సంభవించిన అర్హులైన కుటుంబాలకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందుతుందని, మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఎంపీడీవో లేదా తహసీల్దార్ స్థాయిలోనే మంజూరు ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం జూన్ 4, 6, 8, 10 తేదీల్లో నిర్వహించే గ్రామసభలు, వార్డు సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం, సూపర్ ఎల్‌నినో ప్రభావం, తక్కువ వర్షపాతం పరిస్థితులు, ప్రత్యామ్నాయ



పంటల సాగు, నీటి నిర్వహణ, విద్యుత్ రంగ అవసరాలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు.
ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించి ప్రతి ఓటు రక్షణ, కార్యక్రమ షెడ్యూల్, సమర్పించాల్సిన పత్రాలు, దరఖాస్తు విధానం వంటి అంశాలను గ్రామసభల్లో పూర్తిస్థాయిలో వివరించాలని, ప్రజల సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలపై అవగాహన కల్పించాలని సూచించారు. జూలై 15, జూలై 30, ఆగస్టు 15 నాటికి సాధారణ వర్షాలు నమోదు కాకపోతే ఏ పంటలు సాగు చేయాలనే అంశంపై దశలవారీ కార్యాచరణ ప్రణాళికలను రైతులకు వివరించాలని తెలిపారు.గ్రామసభలు కేవలం ప్రభుత్వ సిబ్బందితో నిర్వహించే కార్యక్రమాలుగా కాకుండా ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సభల నిర్వహణ స్థలం, సమయం, ఉద్దేశ్యాన్ని ముందుగానే ప్రజలకు చేరవేసి భారీ స్థాయిలో ప్రజలను సమీకరించాలని సూచించారు.తక్కువ వర్షపాతం ఉన్నా ఆకస్మికంగా భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున గ్రామాల్లో బ్యాకప్ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, కాలువల పూడికతీత, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు.ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలని, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామసభల్లో పాల్గొని వడదెబ్బ నివారణ, వర్షాకాల వ్యాధుల నివారణ, తాగునీటి భద్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అత్యుత్తమ స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.నీటిపారుదల శాఖ అధికారులు జిల్లాలోని చెరువుల కట్టల బలాన్ని పరిశీలించి, మరమ్మతులు అవసరమైన ప్రాంతాల్లో వెంటనే పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఆర్డీవోలు గంగయ్య, సురేష్, ఏసీపి గోదావరిఖని రమేష్, జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లో బడిబాట పండుగనాణ్యమైన విద్య

– వికుర్తి లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయుడు



**వేములవాడ,జూన్,3:ప్రజాజ్యోతి.** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం లో భాగంగా ఈరోజు ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడ లో విద్యార్థులు మరియు తల్లిదండ్రులచే ప్రతిజ్ఞ చేయించి, బడిబాట ఆవశ్యకత మరియు ప్రతిజ్ఞ యొక్క పూర్తి వివరాలు వివరించనైనది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వికుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "ప్రతి ఒక్కరు బడిబాట కార్యక్రమంలో భాగస్వామిగా పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ను విజయవంతం చేయాలని, పాఠశాల వయస్సు ఉన్న పిల్లలందరినీ బడుల్లో చేరేలాగా చూడాలని, ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ సాయి విద్యా ప్రమాణాలను అందించడం మరియు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రత్యేక సహాయం అందించడం జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు మరియు పౌష్టికాహార మధ్యాహ్న భోజనం, విశాలమైన ఆట స్థలంతో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య అందించబడుతుందని, కావున మేధావులు, విద్యావంతులు, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోఅత్యధిక సంఖ్యలో పిల్లలను చేర్పించి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తమ వంతు సహకారం అందించాలని" పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్చేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వేములవాడ,జూన్,3:ప్రజాజ్యోతి** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనుల్లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వీటీఏడీఏ (వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ) ఆద్వర్యంలో రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదాన సత్రం, బద్ది పోచమ్మ ఆలయం అభివృద్ధి పనులు, ప్రధాన రోడ్డు విస్తరణ పనులనుజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. పనుల పురోగతిపై ఆర్ అండ్ బీ అధికారులను అడిగి



తెలుసుకున్నారు. పనులు వేగంగా పూర్తి చేయడంపై అధికారులకు పలు సూచనలు చేశారు.రాజన్న ప్రధాన ఆలయ విస్తరణ, ఇతర ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. పనుల్లో వేగం పెంచాలని, అవసరమైన పనివారి సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు.
రాజన్న ఆలయం నుంచి మూల వాగు బ్రిడ్జి వరకు కొనసాగుతున్న ప్రధాన రోడ్డు విస్తరణ పనులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. పనుల పురోగతి, పూర్తి చేయడం పై వేములవాడ మున్సిపల్ అధికారులను ఆరా తీశారు. పనులు వేగంగా పూర్తి చేసి.. వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.రాజన్న, బద్ది పోచమ్మ ఆలయాల విస్తరణ, అభివృద్ధి పనులు, నిత్యాన్నదానం సత్రం నిర్మాణ పనులు, రోడ్డు విస్తరణ పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారో గడువు తేదీ ఇవ్వాలని ఆయా శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.సమావేశంలో ఆర్‌అండ్ బీ ఈఈ నరసింహాచారి, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఆలయ డిప్యూటీ ఈఓ భాస్కర్ శర్మ, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్, టీపీఓ అన్సార్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం మహాదానం.. ఇద్దరికి వెలుగులు ప్రసాదించిన కొక్కుల విజయ



**ఇల్లందకుంట జూన్ 3(ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన కొక్కుల విజయ (56) మృతి అనంతరం ఆమె కుటుంబ సభ్యులు చూపిన మానవతా దృక్పథం ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపనుంది. బుధవారం ఉదయం గుండెపోటుతో విజయ మృతి చెందగా, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు కుటుంబ సభ్యులకు నేత్రదానం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. దీంతో భర్త కొక్కుల దేవేందర్, కుమారుడు యశ్వంత్‌తో పాటు కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించారు.సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ నరేందర్ సహకారంతో విజయ నేత్రాలను సేకరించి హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్‌కు తరలించారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు లభించే అవకాశం ఏర్పడిందని నిర్వాహకులు తెలిపారు .నేత్రదానం కార్యక్రమం విజయవంతం కావడంలో డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటికేసి శివానందయ్య, ముత్యాల జగదీశ్వర్, చిదురాల శ్రీనివాస్, వంగల రమేష్ తదితరులు సహకరించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి, ముఖ్య సలహాదారు నూక రమేష్, గౌరవ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, లగిశెట్టి చంద్రమౌళి తదితరులు కుటుంబ సభ్యులను అభినందించారు.నేత్రదానం ద్వారా మరణానంతరం కూడా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, ప్రతి ఒక్కరూ నేత్రదానం పట్ల అవగాహన పెంపొందించుకొని స్వచ్ఛందంగా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. విజయ కుటుంబం తీసుకున్న నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## 50 కెజి ల బియ్యం అందజేత




**కొనరావుపేట, జూన్.3(ప్రజాజ్యోతి)**కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన శనిగరపు పరుశరాములు ఇటీవలే మృతి చెందగా కొనరావుపేట మండల శాలివాహన సంఘం ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మర శాలివాహన సంఘం అధ్యక్షుడు వంగపల్లి పరశు రాములు, ప్రధాన కార్యదర్శి వంగపల్లి దేవరాజు, వంగపల్లి శేఖర్, యూత్ అధ్యక్షులు వంగపల్లి రాము, శనిగరపు మల్లేశం పరశురాములు పాల్గొన్నారు.

# పీఎంజె దొంగల విచారణకు కోర్టు గ్రీన్ సిగ్నల్

**– కస్టడీలోకి ప్రధాన సూత్రధారితో పాటు మరో ముగ్గురు**

**– దోచుకున్న సొత్తు రికవరీపై ప్రత్యేక దృష్టి**

**– వెలుగులోకి రానున్న అసలు నిజాలు**

**కరీంనగర్ క్రైం,జూన్ 03,ప్రజాజ్యోతి:** కరీంనగర్ నగరంలో సంచలనం సృష్టించిన పీఎంజె జ్యువెల్లర్స్ దోపిడీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది.ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా గుర్తించిన సుబోధ్ సింగ్‌తో పాటు మరో ముగ్గురు నిందితులను పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. కేసు దర్యాప్తును మరింత వేగవంతం చేసి దోపిడీకి గురైన బంగారం,నగదు ఇతర విలువైన వస్తువులను రాబట్టేందుకు పోలీసులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు.ఈ కేసులో నిందితులుగా ఉన్న సుబోధ్ సింగ్,రఘునాథ్ కర్మాకర్ అలియాస్ జగీరా సింగ్,రాబిష్ కుమార్ అలియాస్ ప్రద్యుమన్,మెహతాబ్ ఖాన్ ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉండగా,వీరిని విచారణ నిమిత్తం కస్టడీకి అప్పగించాలని దర్యాప్తు అధికారులు కోర్టును ఆశ్రయించారు. పోలీసుల అభ్యర్థనను పరిశీలించిన న్యాయస్థానం కస్టడీకి అనుమతి మంజూరు చేయడంతో బుధవారం భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య కరీంనగర్ జిల్లా జైలు నుంచి నిందితులను పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు.కోర్టు అనుమతి అనంతరం ప్రత్యేక బృందాల ఆధ్వర్యంలో నిందితులను విచారణ కేంద్రానికి తరలించారు.ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. నిందితులను విడివిడిగా,అలాగే సమిష్టిగా



ప్రశ్నిస్తూ దోపిడీ ప్రణాళిక ఎలా రూపొందించారనే అంశంపై అధికారులు ఆరా తీస్తున్నారు.పోలీసు వర్గాల సమాచారం ప్రకారం,దోపిడీకి ముందు జరిగిన రెక్కీ, నిందితుల మధ్య జరిగిన సమన్వయం,దోచుకున్న సొత్తును ఎక్కడికి తరలించారు,దానిని ఎవరి వద్ద దాచిపెట్టారు, ఇంకా ఈ కేసులో ఇతరుల పాత్ర ఉందా అనే కోణాల్లో లోతైన విచారణ కొనసాగుతోంది. ముఖ్యంగా దోచుకున్న బంగారం,ఆభరణాలు, నగదు రికవరీపై దర్యాప్తు బృందాలు ప్రధానంగా దృష్టి సారించాయి.ఈ కేసులో ఇప్పటికే సేకరించిన సాంకేతిక ఆధారాలు,సీసీటీవీ ఫుటేజీలు,కాల్ డేటా రికార్డులు,ఇతర సమాచారంతో నిందితులను ప్రశ్నిస్తూ కీలక సమాచారాన్ని రాబట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.కస్టడీ విచారణ ద్వారా మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పోలీసులు భావిస్తున్నారు.దోపిడీ వెనుక ఉన్న పూర్తి కుట్రను ఛేదించి,దోచుకున్న సొత్తును పూర్తిస్థాయిలో రికవరీ చేయడమే లక్ష్యంగా ప్రత్యేక వ్యూహాలతో పోలీసులు ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. కస్టడీ విచారణ పూర్తయ్యేలోపు ఈ కేసుకు సంబంధించిన మరిన్ని కీలక అంశాలు బయటపడే అవకాశం ఉందని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి.

# ధాన్యం అన్ లోడింగ్ లో వేగం పెంచాలి

**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- ధాన్యం కొనుగోళ్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ -03 (ప్రజాజ్యోతి)** అపరెల్ పార్క్, రైస్ మిల్లులు, గోదాముల్లో ధాన్యం అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, అపరెల్ పార్క్, రైస్ మిల్లులు, గోదాంలలో అన్ లోడింగ్ వేగవంతం చేయడం, ఇప్పటివరకు ఎన్ని కొనుగోలు కేంద్రాలు మూసివేశారు.. తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ బుధవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసి ఉన్న బస్తాలను వెంటనే అపరెల్ పార్క్, రైస్ మిల్లులు, గోదాములకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు ఇంకా అవసరమైన గన్ని సంచులు ముందస్తుగా తెప్పించాలన రైస్ మిల్లుల నుంచి తీసుకోవాలని సూచించారు.కొ



నుగోళ్లు పూర్తయిన కేంద్రాల నుంచి వాహనాలు, హమాలీలను అపరెల్ పార్క్ కు పంపించి, అన్ లోడింగ్ వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, వాహనాలను ఇతర కేంద్రాలను తరలించాలని సూచించారు.కొనుగోళ్లు వేగంగా చేపట్టి.. మూడు రోజుల్లో పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## బొప్పాపూర్ ,పదిరా ,హరిదాస్ నగర్ లో బడిబాట....

**ఎల్లారెడ్డిపేట జోన్ 3( ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ పీఎంసీ పాఠశాల ఉపాధ్యాయులు , ఉపాధ్యాయిని ,విద్యార్థులు హరిదాస్ నగర్, పది రా గ్రామాలలో బడిబాటలో నిర్వహించారు .బొప్పాపూర్ లో గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభను నిర్వహించిన అనంతరము పధిర ,హరిదాస్ నగర్ గ్రామాల్లో ఇంటింటా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులు, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల పైన అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో బొప్పాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, రామ్ మనోహర్ ,బాలయ్య , భాస్కర్ రెడ్డి, రమేష్ ,మంజుల, మహేశ్వరి, పద్మజా విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# యశోద ఆసుపత్రులకు దేశంలోనే అరుదైన ప్లాటినం గుర్తింపు

**– క్రిటికల్ కేర్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీకాంత్**



కరీంనగర్ టౌన్ జూన్ 3 (ప్రజా జ్యోతి ) హైటెక్ సిటీ యశోద అస్పత్రి,తో పాటు మిగతా హైదరాబాద్ యశోద బ్రాంచ్ లలో ఎక్స్‌ట్రా కార్పోరియల్ లైఫ్ సపోర్ట్ ఆర్గనైజేషన్ (ఈఎల్ఎస్ఓ) నుంచి లైఫ్ సపోర్ట్ ఎక్సలెన్స్‌లో అత్యున్నత స్థాయి ప్లాటినం గుర్తింపును పొందాయి. ఈ గుర్తింపు పొందిన దేశంలోని ఏకైక ఈసీఎంఓ (ఎక్స్‌ట్రాకార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజినేషన్) కేంద్రంగా యశోద ఆసుపత్రులు నిలిచాయని అన్నారు.బుధవారం రోజున యశోద బ్రాంచ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో క్రిటికల్ కేర్ క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీకాంత్ మాట్లాడు తూ, రోగుల భద్రత, వైద్య నైపుణ్యం, అంతర్జాతీయ ప్రమాణాల అమలుపై ఆసుపత్రి కట్టుబాటుకు ఈ గుర్తింపు నిదర్శనమని తెలిపారు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడే ఈసీఎంఓ సేవలను అత్యున్నత ప్రమాణాలతో అందిస్తున్నామని చెప్పారు. ప్లాటినం గుర్తింపు పొందిన కేంద్రంగా యశోద ఆసుపత్రులు వీఏ, వీవీ, ఈసీపీఆర్, అవేక్ ఈసీఎంఓతో పాటు బహుళ అవయవ మద్దతు సేవలను అందిస్తున్నాయి. అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు, శస్త్రచికిత్స వైద్యులు, ప్రత్యేక శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది ఈ సేవలకు సహకరిస్తున్నారు.కాలేయం, మూత్రపిం డాలు, గుండె, ఊపిరితిత్తులు, ఎముక మజ్జ మార్పిడి సేవలు, అత్యాధునిక తీవ్ర చికిత్సా విభాగం, నిరంతర మూత్రపిండ ప్రత్యామ్నాయ చికిత్స, ఆధునిక శ్వాస సహాయక వ్యవస్థలు ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయి. తీవ్రమైన గుండె, శ్వాసకోశ వైఫల్యంతో బాధపడుతున్నవారికి ఈసీఎంఓ కీలక ప్రాణాధారంగా నిలుస్తోందిఅన్నారు.దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో అత్యవసర రోగులను వేగంగా తరలించేందుకు ఈసీఎంఓ సదుపాయం కలిగిన ప్రత్యేక గగన అంబులెన్స్ సేవలను కూడా ఆసుపత్రి నిర్వహిస్తోంది. ప్రపంచ స్థాయి వైద్య సేవలతో భారత తీవ్ర చికిత్స రంగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతున్నామని డాక్టర్ శ్రీకాంత్ పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశం లో హరి కిరణ్ మార్కెటింగ్, మధు సూదన్ మార్కెటింగ్, రాజేందర్ మేనజర్ తదితరులు పాల్గొన్నారు.

# 90 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి

**రైతుల ఇబ్బంది పడకుండా ధాన్యం కొనుగోలు పూర్తి చేస్తాం. ప్రతిపక్షాలు ఆరోపణలు చేసిన, మొసలి కన్నీరు కార్చిన రైతులు ఎవరు నమ్మలేదు.**

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



గంగాధర జూన్ 03: (ప్రజా జ్యోతి): రైతుల సహకారంతో చొప్పదండి నియోజకవర్గం లో 90 శాతం ధాన్యం కొనుగోలు చేసినట్లు, మరో మూడు నాలుగు రోజుల్లో మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. బుధవారం గంగాధర మండలం నాగిరెడ్డి పూర్ లో ఏర్పాటు చేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు పై ప్రతిపక్షాలు ఎన్నో ఆరోపణలు చేశాయని, ధాన్యం కొనుగోలు చేయడం లేదని, లారీలు రావడంలేదని బురదజల్లే ప్రయత్నం చేశారని దుయ్యబట్టారు. ప్రతిపక్షాలు ఎన్ని ఆరోపణలు చేసినా, మొసలి కన్నీరు కార్చినా రైతులు వారిని నమ్మలేదని అన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలపై నిత్యం పర్యవేక్షణ చేస్తూ కొనుగోళ్ల ఆలస్యం కాకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అన్ని సమస్యలను అధిగమించి జూన్ మొదటి వారంలోనే ధాన్యం కొనుగోలను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ధాన్యం సేకరణ పది రోజులు ఆలస్యమైనా రైతుల సహకారంతో సకాలంలో పూర్తి చేసినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన మూడు నాలుగు రోజుల్లోనే ధాన్యం డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాము,స్థానిక సర్పంచ్ గునుకొండ బాబు, ఆకుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడి.. ట్రాక్టర్ సీజ్



వీణవంక, జూన్ 3 (ప్రజాజ్యోతి) వీణవంక మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి అప్రమత్తతతో బుధవారం ఉదయం కల్వల రోడ్డుపై అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేశారు.ఎస్సై ఆవుల తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం ఉదయం 6 గంటల సమయంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో కోర్కల్ గ్రామానికి చెందిన రేగుల సతీష్ (తండ్రి రాజయ్య) ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుబడ్డాడు. విచారణలో ట్రాక్టర్ యజమాని అదే గ్రామానికి చెందిన కొలిపాక తిరుపతి (తండ్రి సమ్మయ్య, 31 సంవత్సరాలు)గా గుర్తించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ట్రాక్టర్ (నెం. టీజీ 02టీ 4624) మరియు ట్రాలీ (నెం. టీఎస్ 02టీ 4625)లను సీజ్ చేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిస్తే సహించం: శాతవాహన యూనివర్సిటీ విద్యార్థులు



కరీంనగర్ టౌన్.జూన్ 3 ( ప్రజాజ్యోతి ) తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం మరియు రాష్ట్ర ఆవిర్భావ చరిత్రను కించపరిచే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ శాతవాహన యూనివర్సిటీ విద్యార్థు లు బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా తెలంగాణ విభజన, రాష్ట్ర అస్తిత్వంపై జరుగుతున్న వ్యాఖ్యలకు అధికార పార్టీల నుంచి కొద్దిమంది నాయకులు మాత్రమే స్పందించడం బాధాకరమని అన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో మంత్రి పొన్నం ప్రభాకర్ మొదటి నుంచీ ఘాటుగా స్పందిస్తూ తెలంగాణ గౌరవాన్ని కాపాడుతున్నారని పేర్కొన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీశాయని విద్యార్థులు ఆరోపించారు. తెలంగాణను ఎవరూ అవమానపరచకూడదని, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారు స్పష్టం చేశారు.తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల సొత్తని, రాష్ట్ర గౌరవాన్ని కించపరిచే ఏ ప్రయత్నాన్నైనా ప్రజలు తిప్పికొడతారని పేర్కొన్నారు. తెలంగాణ పట్ల గట్టిగా స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ వైఖరిని స్వాగతిస్తూ, ఆయనకు మద్దతుగా యూనివర్సిటీ ప్రాంగణంలో పాలాభిషేక కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరికే మహేష్, వరుణ్, శివాజీ, అశోక్, ప్రవీణ్, లక్ష్మణ్, శ్రీధర్, మహేశ్వరి, లక్ష్మి, ప్రేమ్, వంశీ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్సు ఢీ కొట్టడంతో చిన్నారి మృతి



కరీంనగర్ క్రైం,జూన్ 03,ప్రజాజ్యోతి: కరీంనగర్ నగరంలో బుధవారం విషాదకర ఘటన చోటుచేసుకుంది.రోడ్డు దాటుతున్న ఇద్దరిని ప్రైవేట్ పాఠశాల బస్సు ఢీకొనడంతో ఓ చిన్నారి మృతి చెందగా,మరో మహిళ గాయపడి చికిత్స పొందుతోంది.ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.త్రీ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ తిరుమల్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన చంద్రగిరి విజయ,పెద్ది వాత్సవి (7) కలిసి గాయత్రి నగర్‌లోని తమ బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వస్తున్నారు.ఈ క్రమంలో మారుతీ నగర్ చౌరస్తా వద్ద రోడ్డు దాటుతుండగా ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు అతివేగంగా వచ్చి వారిని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో చిన్నారి వాత్సవికి తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే స్థానికులు ఆమెను ఆసుపత్రికి తరలించగా,చికిత్స పొందుతూ మృతి చెందింది.మరోవైపు చంద్రగిరి విజయకు తలకు, చేతులకు గాయాలు కావడంతో ఆమె ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందు తోంది.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.పాఠశాల బస్సుల డ్రైవర్ల నిర్లక్ష్యంగా, అతివేగంగా వాహనాలు నడపడం వల్ల ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రమాదం జరిగిన ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.మృత చిన్నారి తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగమే ప్రమాదానికి కారణమా అనే కోణంలో విచారణ చేపట్టినట్లు త్రీ టౌన్ సీఐ తిరుమల్ గౌడ్ తెలిపారు.

# సి పి ఆర్ చేసి నిండుప్రాణాన్ని కాపాడిన కానిస్టేబుల్ భాస్కర్ ఎస్ పి ప్రశంస



**ఇల్లంతకుంట జూన్ 3(ప్రజజ్యోతి)** సిరిసిల్ల జిల్లా కోర్టు ఆవరణలో జరిగిన ఒక హృదయాన్ని హత్తుకునే ఘటనలో కొనరావుపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ తన సమయస్ఫూర్తి, చాకచక్యంతో ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడి అందరి ప్రశంసలు అందుకున్నారు .రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మం డలంలోని కందికట్కూర్ గ్రామానికి చెందిన వెంకటేశం అనే వ్యక్తి ఒక కేసు నిమిత్తం బుధవారం రోజు సిరి సిల్ల జిల్లా కోర్టుకు హాజరయ్యారు. ఈ క్రమంలో ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో కోర్టు ఆవరణలోనే కుప్పకూలిపోయారు. అక్కడే కోర్టు విధుల్లో ఉన్న కానిస్టేబుల్ భాస్కర్ వెంటనే స్పందించి, ఎలాంటి ఆలస్యం చేయకుండా సీపీఆర్ (ఝుతీఎఱశీ ాబశ్రీఎశీఝుతీఎ =వంబంఎత్ఖ్‌ఱశీఅ) నిర్వహించారు. భాస్కర్ చేసిన సకాల చర్యతో వెంకటేశం తిరిగి స్పృహలోకి వచ్చి ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. పోలీసు శాఖ ఉన్నతాధికారులు సిబ్బందికి అందించిన సీపీఆర్ శిక్షణ ఫలితంగా ఒక నిండు ప్రాణం నిలబడిందని పలువురు అభిప్రాయపడ్డారు .ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని సమయానికి రక్షించిన కానిస్టేబుల్ భాస్కర్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రత్యేకంగా అభినందించారు. ఆయన సేవాభావం, అప్రమత్తత పోలీసు శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు. కానిస్టేబుల్ భాస్కర్ చూపిన మానవత్వం, సమయస్ఫూర్తిపై నెటిజన్లు సైతం సోషల్ మీడియా వేదికగా ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## – ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు



**సుల్తానాబాద్, జూన్ 3: (ప్రజా జ్యోతి)** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, టెట్‌కు సంబంధించిన అంశాలపై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) నాయకులు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టెట్ నిర్వహణ, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు, ఖాళీ పోస్టుల భర్తీతో పాటు విద్యారంగానికి సంబంధించిన పలు సమస్యలను నాయకులు ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని విజయ రమణారావు హామీ ఇచ్చినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాధ్యులు అన్నమనేని తిరుపతిరావు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు గసిగంటి శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా రాష్ట్ర బాధ్యులు దుగ్యాల శ్రీనివాసరావుతో పాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# వరి పంటకు బదులుగా పప్పు ధాన్యాల పంటలు సాగు చేయాలి

**... జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, బత్తిన శ్రీనివాస్**

**జిల్లాలో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు**

**ఎరువులు, విత్తనాలు సరిపడా అందుబాటులో ఉన్నాయి**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్- 03 ప్రజా జ్యోతి;**
జిల్లాలోని రైతులు వరి, మొక్కజొన్న పంటలకు బదులుగా పప్పు ధాన్యాల పంటలు సాగు చేయాలని చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బత్తిన శ్రీనివాస్ అన్నారు. బుధవారం ?పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో విత్తన, ఎరువులు, పురుగుమందుల డీలర్లతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ,,, ఎల్నినో ప్రభావం దృష్ట్యా రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని డీలర్లకు సూచించారు. జిల్లాలో అవసరమైన విత్తనాలు, ఎరువులు, పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎరువుల డీలం ్ల విధిగా ఈపాస్ (వ్రాశీ) యంత్రాల ద్వారానే విక్రయాలు నిర్వహించాలని, తద్వారా యూరియా వంటి ఎరువులు రైతులకు అందుబాటులో ఉంటాయని, గతంలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన వారిపై నమోదైన కేసులను గుర్తు చేస్తూ, అటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో నకిలీ విత్తనాల నియంత్రణకు జిల్లా కలెక్టర్ అనుమతితో ప్రత్యేక 'టాస్క్ ఫోర్స్ కమిటీ'ని ఏర్పాటు చేశామని, ఈ కమిటీలో వ్యవసాయ శాఖ ఏడిఏ ఎం. శ్రీనాథ్, విత్తన ధృవీకరణ సంస్థ ఏడిఏ ప్రశాంతి, పోలీస్ శాఖ నుండి సుల్తానాబాద్ ఏఎస్ఐ వి. లచ్చిరెడ్డి, రవాణా శాఖ ఏఎమ్‌వీ ఇన్‌స్పెక్టర్ పానుగంటి వంశీకృష్ణ, విత్తన సంస్థ మేనేజర్ భిక్షం సభ్యులుగా ఉంటారని వెల్లడించారు. ఈ బృందం 24 గంటలు పర్యవేక్షిస్తుందని, రాత్రి వేళల్లో కూడా తనిఖీలు నిర్వహిస్తామని, ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని,?గతంలో నకిలీ పత్తి విత్తనాలు విక్రయించిన వారిపై నమోదైన కేసులను గుర్తు చేస్తూ, అటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల ,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కాంతారావు, శ్రీనాధ్, అంజని, వ్యవసాయ అధికారులు, పోలీస్ శాఖ సీఐలు, స్టేషన్ హౌస్ అధికారులు, విత్తన ధృవీకరణ సంస్థ ఏడిఏ ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**బోయినిపల్లి, జూన్ 3 ప్రజా జ్యోతి )** బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామం హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల ( ఏ ఎస్ ఐ )గా పదోన్నతి పొందిన విలాసాగర్ గ్రామ వాస్తవ్యుడ ు మొగిలి గంగరాజం ని విలాసాగర్ గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య ,ఉపసర్పంచ్ పొత్తూరి శైలజ-రాజు ,గ్రామ వార్డు సభ్యులు కలిసి గంగరాజం కి శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు,కష్టపడి పనిచేస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవడం ద్వారా గంగరాజం గ్రామ యువతకు ఆదర్శంగా నిలిచారని,ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి గ్రామానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు,వార్డు సభ్యులు దమ్మ వెంకటరమణ,దయ్యాల రేణుక,జోగు శంకర్,సుంకపాక హేమలత-అనిల్,మార్కెట్ డైరెక్టర్ కళ్లేపెల్లి సతీష్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్,గ్రామ కార్యదర్శి జనగం శేఖర్,గ్రామ పెద్దలు,యువకులు మరియు గ్రామస్తులు పాల్గొని గంగరాజం కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వ పథకాలు,టోల్ ఫ్రీ నెంబర్లపై అవగాహన

**ధర్మారం, జూన్ 3 (ప్రజాజ్యోతి న్యూస్):**ధర్మారం మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ హాజరై ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, వాటి ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు. అలాగే మహిళలు, పిల్లల రక్షణ కోసం అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్లు 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్),181 (మహిళా హెల్ప్‌లైన్),14567 (సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్),155326 (సైబర్ క్రైమ్ సహాయ కేంద్రం) గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేకంగా చర్చిస్తూ, బాల్య వివాహాల వల్ల బాలబాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్‌పై పడే ప్రతికూల ప్రభావాలను వివరించారు. బాల్య వివాహాలను నిరోధించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాల ఉద్దేశాన్ని తెలియజేస్తూ, ఇటువంటి సంఘటనలు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో చట్టాలపై, సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించడం ద్వారా సామాజిక మార్పు సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ భాగ్య, సీనియర్ మెట్ శ్రీనివాస్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



## సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి: పుల్కం రాజు



**వేములవాడ,జూన్.3:ప్రజాజ్యోతి** వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన వార్డు ఆఫీసర్లతో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణంలో ప్రజా పాలన ప్రగతి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతోందని స్పష్టం చేశారు. రేపటి నుంచి ప్రారంభం కానున్న వార్డ్ సమావేశాలను అత్యంత ప్రణాళికాబద్ధంగా నిర్వహించి, విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శాసనసభ్యుల ఆశయాలకు అనుగుణంగా పట్టణాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు ఈ కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యల కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి 'సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్, 2026' నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడికక్కడ చెత్తను శాస్త్రీయంగా సేకరించి తరలించాలని ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా నీటి స్తబ్ధత నివారణకు చర్యలు చేపట్టాలని, ఇందుకోసం కాలువల నిర్మూలన మరియు శుభ్రపరిచే పనులను వేగవంతం చేయాలన్నారు. "జల్ సంచయ్ -- జల్ భాగీదారి" కింద పట్టణంలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ల నిర్మాణం చేపట్టాలని, కలుషిత నీటి సమస్య రాకుండా తాగునీటి సరఫరా మరియు క్లోరినేషన్ నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పట్టణంలోని రోడ్లు, వీధిలైట్ల నిర్వహణను ఎప్పటికప్పుడు చూసుకోవాలని, పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాలలో భాగంగా ప్రతి వార్డులో ప్లాంటేషన్ పనులను ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు.?వార్డు సభలకు వచ్చే ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను స్వయంగా పరిశీలించి వార్డు సభల ద్వారానే వాటిని తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో సాగుతున్న ఈ పట్టణ ప్రగతి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, వార్డుల వారీగా జరిగే ఈ సభలకు ప్రజలందరూ పెద్ద ఎత్తున హాజరై పట్టణాభివృద్ధిలో భాగస్వాములు కావాలని చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాఎల్లమ్మ జాతర ఉత్సవాలు



**తిమ్మాపూర్,జూన్ 3 ( ప్రజా జ్యోతి )** :-కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం మద్దికుంటలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న ఎల్లమ్మ జాతర ఉత్సవాలు బుధవారం పట్నాలతో ముగిసాయి. స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో తొలి రోజు దేవుడి గంగ స్నానంతో జోగు తిరగడం, పోచమ్మ బోనాలు, పుట్టదని, లందకపోవుట,ఎల్లమ్మ బోనాలు, సుంకు పుట్ట కార్యక్రమాల నిర్వహించారు.ఉత్సవాల ముగింపు రోజున ఎల్లమ్మ గుడి వద్ద నిర్వహించిన పట్నాల్లో పంబాల పూజారులు ఎల్లమ్మ దేవత జీవిత చరిత్ర గురించి కథ చెప్పారు. అనంతరం భక్తులు గుడిలో కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించారు. గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లగొండ తిరుపతి గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జి గోపగోని నవీన్ గౌడ్, స్థానిక సర్పంచ్ బుర్ర శ్రీదర్ గౌడ్,వేగురుపల్లిసర్పంచ్ పడాల సతీష్ గౌడ్, గౌడ సంఘం గ్రామాధ్యక్షుడు కెక్కర్ల వెంకటేశం గౌడ్, ఉపాధ్యక్షుడు గోపగోని నరేందర్ గౌడ్,సంఘ సభ్యులు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో ఎల్లమ్మ పట్నాల ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## తడగొండలో ఘనంగా పోచమ్మ బోనాలు



**బోయినపల్లి, జూన్ 3 (ప్రజా జ్యోతి)** బోయినపల్లి మండలం తడగొండలో పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి.డబ్బు చప్పుళ్లు, బైండ్ల వాయిద్యాల నడుమ ఆడపడుచులు ఇంటింటా అమ్మ వారికి బోనం తీసి ఊరేగింపుగా వెళ్లి ఆలయం వద్ద సమర్పించారు. అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు.వేడుకలో సంఘం సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఉప సర్పంచ్, డైరెక్టర్లు నాయకులు, గ్రామస్తులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకు న్నారు.

## నేరాల నియంత్రణలో టెక్నాలజీ వినియోగం ఫలితాలిస్తోంది

### : ప్రభుత్వ విప్ విజయరమణరావు



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 3 ప్రజా జ్యోతి:** నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో ఆధునిక సాంకేతికత వినియోగంతో పోలీసులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు.పెద్దపల్లి పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం సీపీ, డీసీపీ, ఏసీపీ, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పోలీసు అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీపీతో కలిసి పోలీసు సిబ్బందికి హెల్మెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విజయరమణరావు మాట్లాడుతూ దొంగతనాలు, హత్యలు తదితర నేర సంఘటనల్లో నిందితులను త్వరగా గుర్తించి పట్టుకోవడంలో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రజాపాలనలో శాంతి భద్రతలకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పోలీసు శాఖలో అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా పోస్టింగులు ఇస్తున్నామని, దీంతో పోలీస్ స్టేషన్లలో అవినీతి తగ్గుముఖం పట్టిందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన పరిణామాలు ప్రజలకు తెలుసని పేర్కొన్న ఆయన, పెద్దపల్లి నియోజకవర్గంలో పోలీసులు నేరాల నియంత్రణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అభినందించారు. జిల్లా కేంద్రంలోని నాలుగు పోలీస్ స్టేషన్లకు నూతన భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే ఏసీపీ కార్యాలయానికి కూడా కొత్త భవనం నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పోలీసు అధికారులు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవానికి చేటు బేతి మహేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, జూన్ 3 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవానికి చేటుగా మారాయని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి విమర్శించారు.బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జనసేన పార్టీ నిర్వహించిన "నవ నిర్మాణ సభ"లో పాల్గొనేందుకు పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ హైదరాబాద్‌కు రావడాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ జీర్ణించుకోలేక అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.తెలంగాణ ఎవరి వ్యక్తిగత జాగీరు కాదని, రాజకీయ భేదాలు ఉన్నప్పటికీ ప్రజా నాయకుల పట్ల గౌరవప్రదంగా వ్యవహరించాలని బేతి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని అన్నారు.అలాగే, పొన్నం ప్రభాకర్ రాజకీయ వ్యవహార శైలిపై కూడా ఆయన విమర్శలు చేశారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాల్సిన నాయకులు వివాదాస్పద వ్యాఖ్యలతో రాజకీయ వాతావరణాన్ని దెబ్బతీయడం తగదన్నారు.ప్రజలే రాజకీయ నాయకుల భవిష్యత్తును నిర్ణయిస్తారని, ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. తెలంగాణ గౌరవాన్ని కాపాడే విధంగా ప్రజాప్రతినిధులు వ్యవహరించాలని బేతి మహేందర్ రెడ్డి కోరారు.



# మేయర్ కోలగాని శ్రీనివాస్‌కు ఉత్తరాఖండ్ సి ఎం అభినందనలు



కరీంనగర్ టౌన్, జూన్ 3 (ప్రజాజ్యోతి ) ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఋషికేశ్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభమైన ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ 117వ సమావేశాల్లో కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన పుష్కర్ సింగ్ ధామి మేయర్ కోలగాని శ్రీనివాస్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో, అతి పిన్న వయసులో మేయర్‌గా బాధ్యతలు చేపట్టిన కోలగాని శ్రీనివాస్ సేవలను సీఎం పుష్కర్ సింగ్ ధామి ప్రశంసించారు. ఈ సందర్భంగా మేయర్ కోలగాని శ్రీనివాస్ ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.అలాగే సమావేశాలకు అతిథులుగా హాజరైన సుబోధ్ ఉన్నియాల్, ప్రేమ్ చంద్ర అగర్వాల్, మదన్ కౌశిక్, త్రివేంద్ర సింగ్ రావత్, మహేంద్ర భట్ తదితర ప్రముఖులను మేయర్ కోలగాని శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.దేశవ్యాప్తంగా వివిధ నగరాల మేయర్లు పాల్గొంటున్న ఈ సమావేశాల్లో పట్టణాభివృద్ధి, మున్సిపల్ పాలన, ప్రజా సేవల మెరుగుదల వంటి అంశాలపై చర్చలు జరుగుతున్నాయి. కరీంనగర్ నగర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను కూడా మేయర్ కోలగాని శ్రీనివాస్ ఈ వేదికపై ప్రస్తావించినట్లు సమాచారం.

# ప్రీ ప్రైమరీ స్కూలు సందర్శించిన డీఈవో జగన్మోహన్ రెడ్డి



గంభిరావుపేట జూన్ 3 (ప్రజా జ్యోతి) గంభీరావుపేట మండలం లోని లింగన్నపేటలోని పూర్వ ప్రాథమిక పాఠశాలను డిఇఓ జగన్మోహన్ రెడ్డి సందర్శించడం జరిగింది. ప్రీ ప్రైమరీ కి సంబంధించిన స్కూలు లో నీ రూము,ఆటవస్తువులు ,బొమ్మలు, కార్డ్స్ మిగతా అన్ని వస్తువులను పరిశీలించడం జరిగింది. వాటిని సక్రమంగా వినియోగించాలని, పలు సూచనలు చేశారు. వీట వల్ల విద్యార్థులను ఆకర్షింప చేసి ఈ సంవత్సరంలో ఎన్రోల్మెంట్ ని పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఓ పద్మజా, క్వాలిటీ కోఆర్డినేటర్ బచ్చు అశోక్ , ఎంఈఓ గంగారాశీ ,ప్రధాన ఉపాధ్యాయులు శ్రీమతి, ఉపాధ్యాయ బృందం,ప్రి ప్రైమరీ ఇన్ స్ట్రక్టర్, సిఆర్పిల తోపాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రామడుగులో ఎమ్మార్వో పోస్టు ఖాళీ

- అర్జీదారులకు తీరని ఇబ్బందులు
- ఎమ్మార్వో బదిలీతో నిలిచిపోయిన రెవెన్యూ సేవలు....
- కుల,ఆదాయం,భూ క్రయవిక్రయ దరఖాస్తులు పెండింగ్
- నూతన ఎమ్మార్వో నియామకంలో జాప్యంపై ప్రజల ఆవేదన...




**రామడుగు,జూన్ 3(ప్రజా జ్యోతి)** రామడుగు మండలంలో ఎమ్మార్వోగా విధులు నిర్వహించిన రాజేశ్వరి ఇటీవల బదిలీపై వెళ్లిన అనంతరం ఇప్పటివరకు నూతన ఎమ్మార్వోను నియమించకపోవడంతో రెవెన్యూ సేవలు అస్తవ్యస్తంగా మారాయి. మండల ప్రజలు కుల, ఆదాయం,నివాస ధ్రువీకరణ పత్రాలు,భూ క్రయవిక్రయాలు, వారసత్వ మార్పిడి, పట్టాదారు పాస్‌బుక్ సంబంధిత పనుల కోసం కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా ఆశించిన స్థాయిలో సేవలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పెండింగ్‌లో వందలాది దరఖాస్తులుమండల లోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు రెవెన్యూ సేవల కోసం మీ సేవ కేంద్రాల ద్వారా,నేరుగా తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకున్నారు.అయితే ఎమ్మార్వో పోస్టు ఖాళీగా ఉండటంతో అనేక దరఖాస్తులు పరిశీలన దశలోనే నిలిచిపోయి నట్లు తెలుస్తోంది.ముఖ్యంగా కుల, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు, నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విద్యార్థులు,ఉద్యోగార్థులకు ఇబ్బందులుప్రస్తుతం వివిధ విద్యా ప్రవేశాలు,స్కాలర్‌షిప్‌లు, ఉద్యోగ నియామకాలకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా అవసరం.కానీ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంతో విద్యార్థులు, ఉద్యోగార్థులు ఆందోళన చెందుతున్నారు. సమయానికి ధ్రువపత్రాలు అందకపోతే అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- భూ క్రయవిక్రయాలపై ప్రభావం..**

ప్రభుత్వం భూములకు సంబంధించి మార్కెట్ వాల్యూ పెంచుతున్న నేపథ్యంలోమండలంలో భూముల కొనుగోలు, విక్రయాలు, వారసత్వ మార్పిడి, ఎన్ఓసీలు, రెవెన్యూ అనుమతులు వంటి పనులు కూడా ఆలస్యమవుతున్నాయి. భూ యజమానులు, రైతులు సంబంధిత ధ్రువీకరణలు పొందలేక ఆర్థిక లావాదేవీలను వాయిదా వేసుకోవాల్సి వస్తోందని తెలుస్తోంది. దీంతో వ్యవసాయ, వ్యాపార కార్యకలాపాలపై కూడా ప్రభావం పడుతోంది.

**- రోజూ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు**

దూర ప్రాంత గ్రామాల నుంచి వచ్చే ప్రజలు కార్యాలయానికి చేరుకున్న తర్వాత ఎమ్మార్వో లేరనే సమాచారం తెలుసుకుని నిరాశతో వెనుదిరుగుతున్నారు. కొందరు ఒకే పని కోసం పలుమార్లు రావాల్సి వస్తోందని, ప్రయాణ ఖర్చులతో పాటు సమయం కూడా వృథా అవుతోందని వాపోతున్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్న డిమాండ్ఎమ్మార్వో పోస్టు భర్తీ అయ్యే వరకు సమీప మండలానికి చెందిన అధికారికి అదనపు బాధ్యతలు అప్పగించి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు అత్యంత కీలకమైన రెవెన్యూ సేవలు నిలిచిపోకుండా జిల్లా ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఎమ్మార్వో లేక కుల ధ్రువీకరణ, ఆదాయ నివాస,భూ క్రయవిక్రయ అనుమతులు,వా రసత్వ మార్పిడి దరఖాస్తులుపట్టాదారు పాస్‌బుక్ సంబంధిత సేవలువివిధ రెవెన్యూ ధ్రువీకరణలు వంటి సేవలు నిలిచిపోయాయి.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించిరామడుగు మండలానికి వెంటనే నూతన ఎమ్మార్వోను నియమించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలి. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితికి ముగింపు పలకాలి" అని మండల ప్రజలు కోరుతున్నారు.

# దొంగతుర్తిలో చెత్త బుట్టల పంపిణీ

## పారిశుద్ధ్య పరిరక్షణకు వినూత్న కార్యక్రమం




**ధర్మారం,జూన్ 3 (ప్రజాజ్యోతి న్యూస్):**రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చేందుకు దొంగతుర్తి గ్రామ 11వ వార్డు సభ్యులు కొమ్ము శ్రావణి పరమేష్ ఆధ్వర్యంలో చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించార ు.గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వార్డు సభ్యులు ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పుట్టిన ఊరికి ఏదో ఒకటి చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన దొంగతుర్తి గ్రామానికి చెందిన కాల్వ అంజన్ కుమార్, ఖీశీబఱఅవతీ ఐ జజుూ శీట ఖ్ఠతీబజుూ జ=ూ, సౌజన్యంతో చెత్త బుట్టలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన పరిసరాల ప్రాముఖ్యతను వివరించారు. ఇంటి వద్ద చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టల్లో వేయడం ద్వారా వ్యాధుల నివారణతో పాటు గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొంటుందని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో అపరిశుభ్రత వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొదారి మంగ, ఉప సర్పంచ్ తమ్మడవేణి రాజయ్య, వార్డు సభ్యులు దాడి సదయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి సమ్మయ్య, గ్రామస్తులు జోగయ్య, రమేష్, చంద్రశేఖర్, శ్రీనివాస్, అంజయ్య, యువకులు దిలీప్, అరుణ్, అభి, రాజు, ఈశ్వర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.గ్రామ పరిశుభ్రతకు తోడ్పడే ఈ కార్యక్రమాన్ని చేపట్టిన వార్డు సభ్యులు, దాత కాల్వ అంజన్ కుమార్‌ను గ్రామస్తులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# మహిళా పోలీస్ స్టేషన్‌తో మహిళలపై నేరాలు గణనీయంగా తగ్గాయి

ప్రజల సహకారంతో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేస్తాం

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

సీసీ కెమెరాల సాంకేతిక వ్యవస్థతో నేర నియంత్రణ మరింత బలోపేతం : ఎమ్మెల్యే విజయ రమణారావు



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 3 ప్రజా జ్యోతి;** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్,పెద్దపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో, పెద్దపల్లి పట్టణ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 65 సీసీ కెమెరాలను రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా,పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ విజయ రమణారావు,పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమం పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐలు లక్ష్మణరావు, నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.పెద్దపల్లి పట్టణం ప్రస్తుతం నిఘానేత్రాల పర్యవేక్షణలో ఉంది. నేరాల నియంత్రణ, ప్రజల రక్షణ,భద్రతలో భాగంగా గతంలో ఏర్పాటు చేసిన 70 సీసీ కెమెరాలకు అదనంగా నేడు మరో 65 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ విజయ రమణారావుకు అభినందనలు తెలిపారు.పెద్దపల్లి నియోజకవర్గానికి ఒకేసారి నాలుగు పోలీస్ స్టేషన్లు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఈ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు వల్ల ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.ముఖ్యంగా మహిళల భద్రత విషయంలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు సానుకూల ఫలితాలను ఇచ్చిందన్నారు. గతంతో పోలిస్తే జిల్లాలో మహిళలపై జరిగే నేరాలు గణనీయంగా తగ్గాయని వెల్లడించారు. కుటుంబ కలహాలు, భార్యాభర్తల మధ్య తలెత్తే వివాదాల పరిష్కార ంలో మహిళా పోలీస్ స్టేషన్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కౌన్సెలింగ్ ద్వారా అనేక కుటుంబాలు తిరిగి కలుస్తుండటంతో కుటుంబ వ్యవస్థ బలోపేతం అవుతోందని తెలిపారు.పోలీస్ స్టేషన్ల లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి సమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.సీసీ కెమెరాలు నేటి సమాజంలో నేరాల నియంత్రణకు అత్యంత ప్రభావవంతమైన సాధనంగా మారాయని సీపీ తెలిపారు.జిల్లా కేంద్రంగా ఉన్న పెద్దపల్లిలో ట్రాఫిక్ సమస్యలు,రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు వంటి సంఘటనలను నివారించడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు.ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే నేరస్థుల కదలికలను గుర్తించడంలో కూడా ఈ నిఘా వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతుం దని చెప్పారు.ప్రతి వ్యాపార సంస్థ,దుకాణం,కాలనీ,నివాస ప్రాంత ంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సీసీ కెమెరాల ఏర్పాటు,సాంకేతిక ప్రమాణాలు, నిర్వహణ తదితర అంశాల్లో పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.భవిష్యత్తులో అందుబాటులోకి వచ్చే నిధులతో పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాలు, కొత్తగా అభివృద్ధి చెందుతున్న కాలనీలలో కూడా సీసీ కెమెరాల నెట్‌వర్క్‌ను మరింత విస్తరించే దుకు కృషి చేస్తామని తెలిపారు. పోలీసు శాఖ చేపడుతున్న కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు సీపీ కృతజ్ఞతలు తెలిపారు.ప్రజల సహకారంతోనే శాంతిభద్రతల పరిరక్షణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు.ముఖ్యంగా సీసీ కెమెరాల ఏర్పాటు,నిర్వహణ విషయంలో పోలీస్ కమిషనర్ చొరవ అభినందనీయమని పేర్కొన్నారు.గతంలో పట్టణంలో ఏర్పాటు చేసిన అనేక సీసీ కెమెరాలకు మరమ్మతులు చేయించడంతో పాటు కొత్త కెమెరాలను ఏర్పాటు చేసి నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేశారని తెలిపారు.ప్రస్తుతం పెద్దపల్లి పట్టణంలోకి ఎవరు వస్తున్నారు, ఎవరు వెళ్తున్నారు అనే సమాచారాన్ని పర్యవేక్షించే విధంగా పోలీస్ స్టేషన్‌లో కమాండ్ అండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఆధునిక నిఘా వ్యవస్థను అందుబాటులో ఉంచినందుకు పెద్దపల్లి పోలీసులను అభినందించారు.ఇటీవల ఇతర ప్రాంతాల్లో జరిగిన దోపిడీ ఘటనలను ప్రస్తావి స్తూ,ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని చేపడుతున్న ఈ చర్యలు హర్షణీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెద్దపల్లి నియోజకవ ర్గంలో అవినీతికి తావు లేకుండా పారదర్శక పాలన అందిస్తున్నామని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు.డీసీపీలు, ఏసీపీలు,సీఐలు, ఎస్ఐలు సహా పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వహి స్తున్నారని కొనియాడారు.పెద్దపల్లి నియోజకవర్గంలో విధులు నిర్వహి స్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ ఎలాంటి అవినీతికి అవకాశం ఇవ్వకుండా ప్రజాసేవలో నిమగ్నమై ఉన్నారని, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా కొనసాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.రామగుండం పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి తమ అనుభవం,సమర్థ నాయ కత్వంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారని తెలిపార ు.క్షేత్రస్థాయి పోలీసు సిబ్బంది నుంచి కమిషనర్ స్థాయి వరకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ,మున్సిపల్ చైర్మన్,మున్సిపల్ కమిషనర్,పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,ఎస్ఐలు లక్ష్మణరావు,నరేష్, ప్రజాప్రతినిధులు, ప్రజలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు.

– యాభై కిలోల బియ్యం అందజేత



**కొనరావుపేట, జూన్.3( ప్రజా జ్యోతి)** కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన శనిగరం పరశురాములు,గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగడ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ద్వారా వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొనరావుపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిద్రవేణి ప్రభాకర్, ఉప సర్పంచ్ వాసపల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు మోకనపల్లి బాలరాజు, ఆనందం, గ్రామస్తులు నాగేందర్, మల్లయ్య, పరశురాములు, రజనీకాంత్, పరశు రాములు, రాజయ్య, దేవయ్య, తదితరులు ఉన్నారు.

# వ్యక్తి అనుమానస్పద మృతి

## మృతుడి భార్య కూతురుపై అనుమానాలు

**చిగురుమామిడి:జూన్03, ప్రజా జ్యోతి** చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన అల్లెపు రాజయ్య(48) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో బుధవారం మృతి చెందినట్లు చిగురుమామిడి ఎస్సై పృధ్వీధర్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బొమ్మనపల్లి గ్రామాని కి చెందిన అల్లెపు రాజయ్యకు తన భార్య పోచవ్వకు,కూతురు రేణుకకు భూమి రిజిస్ట్రేషన్ విషయంలో గొడవలు జరుగుతున్నాయని,ఈ నేపథ్యంలో తన కుమారుడుని భార్య,కూత ురు కలిసి చంపి ఉంటారని పూర్తి విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని మృతుడి తల్లి కొమురవ్వ చిగురుమామిడి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వివరించారు.తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# మా భూమిని మాకు ఇప్పించండి

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన గ్రామస్తులు

**తిమ్మాపూర్ జూన్ 3 ( ప్రజాజ్యోతి ) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నేంపెల్లి గ్రామంలో 1981 సంవత్సరం లో చందాలు వేసుకొని వైద్యసహాయం కోసం హాస్పిటల్ నిర్మాణం చేయించుకోవాలని, భూమిని కొనుగోలు చేసి నేరుగా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అలాగే హెల్త్ సర్వీసెస్ డిపార్టుమెంట్ పేరుమీద గిఫ్ట్ చేయించమని ఇట్టి భూమిలో ఈ మధ్యనే హాస్పిటల్ భవన నిర్మాణం చేపట్టగా.ఇట్టి భూమిలో 8 గుంటల భూమి తక్కువగా ఉండడంతో తిమ్మాపూర్ తహశీల్దార్ కు దరఖాస్తు చేసుకోగా,తహశీల్దార్ సర్వేయర్ ని మోకా మీదకు పంపి కొలతలు వేయించగా మాకు తక్కువగా ఉన్న 8 గుంటల భూమి ఇతరుల భూమిలో కలిసినట్లు చూపెట్టి అందులో నుండి 5 గుంటలు తిరిగి మాకు చూపెట్టి హద్దురాళ్లు పాతించినాడు. కానీ ఇంకా 3 గుంటల భూమి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి భూమిలో తేలినందున అతడు హద్దురాళ్లు పాతనీ యకుండా చేస్తూ,అక్రమ కట్టడాలు నిర్మాణం చేస్తున్నా డు.అతని నుండి భూమిని ఇప్పించుటకు గ్రామస్తులు ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసి చర్యలు తీసుకోవాలని కోరారు.



# ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి రెండు ఆవుల మృతి.. రైతుకు తీవ్ర ఆర్థిక నష్టం



రాయికల్, జూన్ 03 (ప్రజా జ్యోతి) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం బోర్నపల్లి గ్రామ శివారులో విషాద ఘటన చోటుచేసుకుంది. నిర్మల్ జిల్లా కడెం మండలం పెరికపల్లి గ్రామానికి చెందిన బొడ్డు సత్తెన్నకు చెందిన రెండు ఆవులు ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి మృతి చెందాయి. స్థానికుల వివరాల ప్రకారం, బోర్నపల్లి గ్రామ శివారులో మేస్తున్న సమయంలో ఆవులు ట్రాన్స్‌ఫార్మర్ సమీపానికి వెళ్లి విద్యుత్ షాక్‌కు గురయ్యాయి. దీంతో రెండు ఆవులు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనతో రైతు బొడ్డు సత్తెన్నకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. తన జీవనాధారంగా ఉన్న ఆవులు మృతి చెందడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. పశువుల మృతితో తనకు గణనీయమైన నష్టం జరిగిందని, ప్రభుత్వం స్పందించి తగిన పరిహారం అందించాలని కోరాడు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి, రైతుకు న్యాయం చేయాలని గ్రామస్థులు కూడా విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆయిల్ పామ్ తోటకు నిప్పుపెట్టిన దుండగులు..

- 60 చెట్లు బూడిద
- ఫైర్ ఇంజన్ రాక ఆలస్యంగా చేరడంతో పెరిగిన పంట నష్టం..
- నష్టపరిహారం కోరిన రైతు



రాయికల్, జూన్ 03 (ప్రజా జ్యోతి) రాయికల్ పట్టణంలోని వాటర్ బెడ్ సమీపంలో ఉన్న రైతు మోసరపు సాయబుకు చెందిన ఆయిల్ పామ్ తోటలో గుర్తుతెలియని దుండగులు నిప్పుపెట్టిన ఘటన కలకలం రేపింది. చేతికొచ్చిన పంట ఉన్న సమయంలో జరిగిన ఈ అగ్నిప్రమాదంలో సుమారు 60 ఆయిల్ పామ్ చెట్లు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. దీంతో రైతుకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లింది. మంటలు ఒక్కసారిగా ఎగిసిపడటంతో స్థానికులు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. అయితే ఫైర్ ఇంజన్ ఆలస్యంగా సంఘటన స్థలానికి చేరుకోవడంతో మంటలు మరింత వ్యాపించి పంట నష్టం పెరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల సహకారంతో మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే పెద్ద ఎత్తున నష్టం జరిగినట్లు తెలిపారు. ఈ ఘటనపై అధికారులు వెంటనే స్పందించి నిప్పుపెట్టిన దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని రైతు మోసరపు సాయబు కోరారు. అలాగే అగ్నిప్రమాదంలో నష్టపోయిన తనకు ప్రభుత్వం నుంచి తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఘటనపై స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది.

# స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా క్రీడా పాఠశాలకు ఎంపికైన సాన్విక

- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మూడు దశాబ్దాల తర్వాత అరుదైన ఘనత
-- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా సన్మానం



రాయికల్, జూన్ 03 (ప్రజా జ్యోతి) జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రానికి చెందిన విస్డం పాఠశాల విద్యార్థిని చిదుమల్ల సాన్విక హైదరాబాద్ గచ్చిబౌలిలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) క్రీడా పాఠశాలకు ఎంపికై అరుదైన ఘనత సాధించింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గత మూడు దశాబ్దాల కాలంలో ఈ ప్రతిష్ఠాత్మక క్రీడా పాఠశాలకు ఎంపికైన తొలి విద్యార్థినిగా సాన్విక నిలవడం విశేషం. క్రీడారంగంలో ప్రతిభ కనబరిచిన సాన్విక సాధించిన విజయంపై పలువురు ప్రజాప్రతినిధులు, క్రీడా ప్రముఖులు, విద్యావేత్తలు అభినందనలు తెలియజేశారు. కరీంనగర్, జగిత్యాల వంటి పట్టణాల్లో అనేక విద్యాసంస్థలు, క్రీడా సదుపాయాలు ఉన్నప్పటికీ గత ముప్పై ఏళ్లలో ఈ స్థాయి ఎంపిక జరగకపోవడం గమనార్హం. ఈ సందర్భంగా విస్డం పాఠశాల కరస్పాండెంట్ ఏ.ఎం. రాజిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపైనా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీపడేలా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, సాన్విక సాధించిన విజయం ఆ కృషికి లభించిన ఫలితమని అన్నారు. సాన్విక చిన్ననాటి నుంచే క్రీడలపై ఆసక్తి కనబరిచిందని, ఆమె ప్రతిభను గుర్తించి ప్రత్యేక శిక్షణ అందించామని తెలిపారు. పాఠశాలలోని ఇతర ప్రతిభావంతులైన క్రీడాకారులను కూడా గుర్తించి వారి నైపుణ్యాలను మెరుగుపరుస్తూ శిక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరమని, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు. కేవలం క్రీడలకే పరిమితం కాకుండా విద్యార్థులు ఏ రంగంలో ప్రతిభ చూపినా వారికి తగిన ప్రోత్సాహం, శిక్షణ అందిస్తున్నామని వివరించారు. ఇదిలా ఉండగా, సాయ్ క్రీడా పాఠశాలకు ఎంపికైన సాన్వికను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఘనంగా సన్మానించారు. మంత్రి చేతుల మీదుగా సన్మానం అందుకోవడం పాఠశాలకు గర్వకారణమని విస్డం పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ సందర్భంగా మంత్రి అందించిన ప్రోత్సాహానికి కరస్పాండెంట్ ఏ.ఎం. రాజిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

కొడిమ్యాల, జూన్ 3,(ప్రజాజ్యోతి): మండలం శ్రీరాములపల్లి గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. బుధవారం సాయంత్రం పేకాడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి నగదును స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## రైతు బీమా చెక్కు పంపిణీ....




ప్రజాజ్యోతి,కోరుట్ల రూరల్, జూన్ 3, కోరుట్ల మండలం ధర్మారం గ్రామానికి చెందిన రైతు దండే నరసింహ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రైతు బీమా పథకం ద్వారా మంజూరైన రూ. 5 లక్షల చెక్కును గ్రామ సర్పంచ్ రంజిత్ రెడ్డి ఆయన భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రజా ప్రభుత్వానికి లబ్ధిదారులు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు , జువ్వాడి కృష్ణారావు లకు కృతజ్ఞతలు తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా పథకం రైతు కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఏం సి డైరెక్టర్ బాపు రెడ్డి,ఎంపీటీసీ సుభాష్ రెడ్డి, సల్ల మల్లా రెడ్డి పాల్గొన్నారు.

## ప్రి-ప్రైమరీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



భీమారం,జూన్ 3 ప్రజా జ్యోతి భీమారం మండలంలోని ఒడ్యాడ్, రాగోజిపేట, మన్నెగూడెం, గోవిందారం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రి-ప్రైమరీ తరగతుల బోధన కోసం మహిళా ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి యాళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. జూన్ 3 నుంచి 6వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్‌తో పాటు ప్రి-ప్రైమరీ ట్రైనింగ్ సర్టిఫికెట్, ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించారు. స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. దరఖాస్తులను రెండు సెట్ల ధృవీకరించిన పత్రాలు, ఒరిజినల్ సర్టిఫికెట్లతో భీమారం ఉన్నత పాఠశాలలో సమర్పించాలని సూచించారు. ఇన్‌స్ట్రక్టర్‌కు రూ. 8,000, ఆయాకు రూ. 6,000 గౌరవ వేతనం అందజేయనున్నట్లు పేర్కొన్నారు.